అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 14 జనవరి 2025 పేజీలు : 04

నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

ముగిసిన జేవిఎస్ అంత్యక్రియలు

– నివాళి అర్పించిన రఘువీరా, అంబిక

హిందూపురం జనవరి 13 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జెఇ వెంకటస్వామి అంత్యక్రియలు సోమవారం ఘనంగా ముగిశాయి. మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి ఉదయం 7 గంటల సమయంలో హిందూపురం విచ్చేసి జెవిఎస్ కు నివాళులర్పించారు. కుమారులు అనిల్ కుమార్, వేణుగోపాల్ ను పరామర్శించి కుటుంబ పెద్దని కోల్పోయినప్పుడే మరింత ధైర్యం తెచ్చుకొని ఉండాలని అన్నారు. మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కేటి శ్రీధర్, పట్టణ మాజీ అధ్యక్షులు నాగరాజు వెంట ఉన్నారు. తదుపరి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, పట్టణ టిడిపి అధ్యక్షులు రమేష్, పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గాంధీ చౌక్ ఎదురుగా నిర్మాణంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం గౌరవాధ్యక్షుడుగా ఉన్న జేవీఎస్ మృతి చెందడంతో ఆలయ కమిటీ ప్రతినిధులు నిమ్మకాయల రాము, చంద్రమోహన్ యాదవ్, అమర్నాథ్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. అంతకుముందు ఆదివారం రాత్రి ఎమ్మెల్యే పిఏ శ్రీనివాసరావు, బాలాజీ మొదలగు వారు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. వైసీపీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, వైసిపి కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివ, మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, ఆడిటర్ నాగేంద్ర, ఆసిఫుల్లా పాల్గొన్నారు. వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వా సుపత్రి రిటైర్డ్ సూపర్డెంట్ డాక్టర్ కేశవులు, లేపాక్షి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ కరణం రమానందన్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కాగా జేవీఎస్ పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ జెండా గౌరవ సూచికంగా మిగతా 2 లో...

అర్బన్ నియోకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సంక్రాంతి శుభాకాంక్షలు

- ఈ పండుగ బోగ భాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్ష
- సంక్రాంతి ప్రతి ఇంట కొత్త వెలుగులు తీసుకొస్తాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, జనవరి 13 ప్రభాతవార్త



ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్ నియోకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా వచ్చిన మకర సంక్రాంతి అంటారన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. సంక్రాంతి పండుగను మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు సంక్రాంతి పండుగను పొంగలి, పిండి వంటలతో, పితృదేవతలు, దేవుళ్ల పూజలతో, మూడవ రోజు కనుమ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలన్నారు. రైతుల జీవితాల్లో నిత్య సంక్రాంతులను కొనసాగించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ సారథ్యంలో వచ్చే సంక్రాంతికి రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. అర్బన్ నియోకవర్గంలోని ప్రతి ఇంటా ఈ పండుగ వెలుగులు నింపే విధంగా దేవున్ని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

సంవత్సరాల రైతుల నిరీక్షణను సాకారం చేసిన మంత్రి పయ్యావుల కేశవ్

- హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీలకు భూములు కోల్పోయిన రైతులకు రూ.16.07 కోట్ల పరిహారం విడుదల
- నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో పరిహారం సొమ్మును జమ చేసిన కూటమి ప్రభుత్వం
-సంక్రాంతి పండుగవేళ రైతుల కుటుంబాల్లో ఆనందోత్సవాలు నింపిన తీపి కబురు

లత్తవరం గ్రామంవద్దగల హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువ



రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణానికి భూములిచ్చి సంవత్సరాల కాలంగా పరిహారం కోసం నిరీక్షిస్తున్న రైతుల కలను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సాకారం చేశారు. ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా పిల్ల కాలువల నిర్మాణం కోసం 2018-19 సంవత్సరంలో జరిగిన భూసేకరణకు సంబంధించి నాడు భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్‌లోవున్న 16,07,92,000 రూపాయల పరిహారాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో మంత్రి జమ చేయించారు. పెండింగ్‌లోవున్న పరిహారం సొమ్ము విడుదల కారణంగా లత్తవరం గ్రామ రైతులకు 3.08 కోట్ల రూపాయలు, ఆమిద్యాల-రాకెట్ల లిఫ్ట్ రైతులకు 4 కోట్ల రూపాయలు, బెలుగుప్ప మండలం నరసాపురం గ్రామ రైతులకు 1 కోటి రూపాయలు విడుదలకాగా ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణం కోసం భూములు కోల్పోయి పరిహారం అందక ఇబ్బందులు పడుతున్న రైతులకు భారీ ఊరట లభించింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ తీసుకొని రైతుల ఇబ్బందులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిహారాన్ని విడుదల చేయించారు. సంక్రాంతి పండుగ వేళ మంత్రి భూములు కోల్పోయిన రైతులకు తీపి కబురు అందించడంతో రైతుల కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

సంక్రాంతి సంబరాల్లో పాలు పంచుకున్న మంత్రి సవిత

- మంత్రి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు - అట్టహాసంగా ఆటల పోటీలు
- అంబరాన్ని అంటిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రాచీన సాంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచిన సంబరాలు - కబడ్డీ ఆడిన మంత్రి

పెనుకొండ జనవరి 13 ప్రభాతవార్త.

పట్టణంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు సంజీవరెడ్డి గారి సవిత ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. సంబరాల్లో మంత్రి ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనందోత్సాహాలతో, ఆటపాటలలో పాల్గొని మునిగితేలారు. ప్రభుత్వజూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో నియోజక వర్గానికి చెందిన వేలాది మంది మహిళలు, యువకులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు . మహిళలు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీల్లో పాల్గొన్నా రు. పోటీలలో పాల్గొన్న మహిళలకు ప్రథమ బహుమతి పదివేల రూపాయలు, ద్వితీయ బహుమతి 5000 రూపాయలు, తృతీయ బహుమతి 3000రూపాయలను మంత్రి అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు సాధారణ బహుమతులు అందజేశారు. సంబరాల్లో భాగంగాపలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. తెలుగుదేశం నాయకులు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. పట్టణంలోని యువకులు ఉత్సాహంగా కోడిపందెలు, పొట్టేళ్ల పోటీలలో పాల్గొన్నారు. చిన్నారులు యువతీ యువకులు గాలిపఠాలు ఎగరవేయడం హరిదాసు కథలు సాంప్రదాయ నాట్యాలు, నృత్యాలు వంటి సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. రైతులు గ్రామీణ ప్రాంత ప్రజలు గంగిరెద్దుల ఊరేగింపు, ఎద్దుల బండ్ల పోటీలో పాల్గొన్నారు. తదనంతరం మంత్రి సైకో జగన్ సైకో జగన్ అంటూ కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. ఎద్దుల బండిలో స్వయంగా నడిపి క్రీడాకారులలో ఉత్సాహం నింపారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్యాలు చిన్నారుల వీక్షకులను విశేషంగా ఆకర్షించాయి.

తాడిపత్రి ప్రాంతంలో ఐఏఎస్ అధికారులు విస్తృత పర్యటన

శ్రీబుగ్గరామలింగేశ్వరున్ని దర్శించుకుంటున్న ఐఏఎస్ అధికారులు , చింతలరాయుని ఆలయ చరిత్ర వివరిస్తున్న అర్చకులు

కోల్డ్‌స్టోరేజీని పరిశీలిస్తున్న అధికారులు

తాడిపత్రి టౌన్, జనవరి 13 ప్రభాతవార్త

తాడిపత్రి ప్రాంతంలో సోమవారం ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్నలు పర్యటించారు. ఇందులో భాగంగా వారు తాడిపత్రి పట్టణంలోని ప్రాచీన శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి, శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు శ్రీబుగ్గరామ లింగేశ్వస్వామి ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీబుగ్గరామలింగేశ్వ రస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు వారిని సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందచేసి ఆశీర్వదించారు. అనంతరం శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయాన్ని సందర్శించి శ్రీవేంకటరమణ స్వామి, శ్రీఆనందవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారికి ఆలయ చరిత్ర తెలియచేసి స్వామివారి ప్రసాదాలను అందచేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయాల ఇఒ రామాంజనేయులు, ఆయా ఆలయాల అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, నందుస్వామి, రవిశర్మ, మురళీస్వామి, కమిటీ సభ్యులు చందు, పరిశె చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తాడిపత్రి మండలం చుక్కలూరు గ్రామం వద్ద వున్న సిద్ధార్థ కోల్డ్‌స్టోరేజ్‌ను వారు పరిశీలించారు. కోల్డ్ స్టోరేజ్‌లో ఫ్రూట్ కేర్ యాక్టివిటి జరుగుతుండడంతో రైతులకు కంపెనీ ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తోంది, బనానా హార్వెస్టింగ్, ప్రీ కూలింగ్ యూనిట్‌లో స్టోరేజ్, ఎగుమతికి సంబంధించి, లాజిస్టిక్స్, తదితర వివరాలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎంఐపిడి రఘునాథరెడ్డి, ఉద్యానశాఖ అధికారి పల్లవి, తహశీల్దార్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

– ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జనవరి 13 ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఎండ, వాన తేడా తెలియకుండా సంవత్సరమంతా ఎంతో కష్టపడి రైతులు పండించిన పంటలు ఇంటికి చేరే రోజు ప్రతి రోజు చిరునవ్వులు శుభ సంతోషాలతో, బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకోవాలని, సిరి సంపదలతో ఉండాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



02ATP27_02ATP27.qxd 13-01-2025 PM 11:03 Page 1

పశువుల షెడ్డును ప్రారంభించిన కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు

బ్రహ్మ సముద్రం.జనవరి.13. ప్రభాతవార్త

పశువుల షెడ్డులను ప్రారంభిస్తున్న కన్వీనర్

మండల పరిధిలోని వేపులపర్తి గ్రామము నందు పశువుల షెడ్డును మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు ప్రసంగిస్తూగత ప్రభుత్వం హయాంలో రైతులకు ఎలాంటి రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వలేదని కూటమిప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే రైతులకు పశువులు గొర్రెలషెడ్లును మంజూరు చేసిందనీ అదేవిధంగా సబ్సిడీతో రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందచేస్తున్నా రాని తెలియచేశారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, మాజీ ఎంపిపి భర్త వన్నూరుస్వామి,క్లస్టర్ ఇంచార్జీ నాగరాజు,టిఎ అవినాష్, ఎఫ్ఎ రవి, మండల డీలర్ల నాయకుడు,మాజీ సర్పంచ్ హనుమంతప్ప పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగకు వీధిదీపాలు వేయించిన సర్పంచ్ మమత

బ్రహ్మసముద్రం జనవరి 13 ప్రభాతవార్త

వీధి దీపాలు వేయిస్తున్న సర్పంచ్

మండలంలోని పడమటి కోడిపల్లి బొబ్బర్లపల్లి పడమటి కోడిపల్లి గొల్లల దొడ్డి గ్రామాలలో సర్పంచ్ మమతా గంగాధర్ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు కొత్త కాంతులు వెదజిల్లాలని గ్రామాలలో వీధి దీపాలు పాడైన చోట కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేశారు కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

అనంతపురం కల్చరల్, జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ పర్వదినాలను పురస్కరించుకొని నగర శివారులోని శిల్పారామంలో(నేషనల్‌పార్క్) సోమవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా భోగి మంటలు వేయడంతో పాటు రంగన్న వారి బృందంచే గంగిరెద్దుల ప్రధర్శన నిర్వహించారు. సాయంత్రం మానస నృత్యకళాకేంద్రం వారి బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు మహాగణతిలో.. కీర్తిశ్రీ, అనూష,పల్లవిలు, స్వాగతం కృష్ణలో సాయిప్రసాద్,నిక్షిత,హారికలు, గోదారిగట్టుమీదలో.. వైష్ణవి,హర్షిత గౌతమిలు, కెరటాల నడుమున ప్రదరశనలో..అనుశ్రీ, పృద్వి,భరత్‌లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలను శిల్పారామం పరిపాలన అధికారి కృష్ణప్రసాద్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా నేడు ,రేపు వివిధ కళాకార బృందాలచే జానపద నృత్యాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నగర ప్రజలతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు హాజరై కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

భోగి మంటల సంబరాలు

బోగి మంటలతో కార్మికులు

డి.హీరేహాళ్, జనవరి 13 ప్రభాతవార్త:

సంక్రాంతి పర్వదినంలో భాగంగా మొదటి రోజు భోగి మంటల పండుగ సంబరాలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. సోమవాం భోగి పురస్కరించుకొని డి.హీరేహాళ్ మండల కేంద్రంలలో కార్మికులు, సీపీఎం నాయకులతో కలిసి భోగి మంటలు వేసి పెరిగిన విద్యుత్తు చార్జీల మంటలను వెంటనే ప్రభుత్వం తగ్గించాలని నినాదాలు చేశారు. మండల పరిధిలోని మల్లపనగుడి, ఓబులాపురం, మడేనహాళ్లి, జాజరకల్లు, సోమలాపురం, గుడిశెలపల్లి, కాదలూరు, కల్యం తదితర గ్రామాల్లో పెద్దలు, చిన్నారులు అన్న తేడా లేకుండా భోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాలకు నాంధి ఫలికారు. ఇక సంక్రాంతి పండుగ, కనుమ పండుగ జరుపుకోవాలని పిండి వంటలు తదితర సాంప్రదాయ పద్ధతులకు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు శ్రీకారం చుట్టనున్నారు.

ఘనంగా గోదాదేవి శ్రీనివాసుల కళ్యాణం

రాయదుర్గం, జనవరి 13 ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ప్రసన్న వెంకటరమణస్వామి దేవాలయంలో సోమవారం గోదాదేవి, శ్రీనివాసుల కళ్యాణోత్సవాన్ని అత్యంవ వైభంగా అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న స్వామివారికి ఉదయాన్నే సుప్రభాతసేవ, గంగపూజ, పంచామృతాబిషేకం, కుంకుమార్చన, వస్త్ర, పుష్ప అలంకరణ, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారికి ఉత్సవ విగ్రహాలను ఆలయ ఆవరణంలోకి తీసుకువచ్చి ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలతో సర్వసుందరంగా గోదాదేవి,శ్రీనివాసుల కళ్యాణోత్సవాన్ని జరిపారు. ఈ కళ్యాణోత్సవాన్ని చూడటానికి భక్తులు, పట్టణ పెద్దలు, నాయకులు తదితరులు హాజరైయ్యారు.

స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ముగ్గుల పోటీలు

హిందూపురం టౌన్ జనవరి 13 ప్రభాతవార్త

ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు

హిందూపురం పట్టణంలోని శ్రీ గుడ్డం రంగనాథ స్వామి ఆలయం వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా రాజ్యలక్ష్మి మోహన ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గులు వేశారు అనంతరం ఆలయ ఆవరణలో ఇతర సాంప్రదాయ క్రీడలు నిర్వహించారు.

ఘనంగా బోగి,సంక్రాంతి పండుగ సంబరాలు

కుందుర్పి, జనవరి 13 ప్రభాతవార్త

భోగి మంటలు వెలిగిస్తున్న దృశ్యాలు

కుందుర్పి మండల కేంద్రంలో, మండల పరిధిలోని వివిధ పంచాయితీలు, గ్రామాల్లో భోగి పంటలు వెలిగించి మంట చుట్టూ తిరుగుతూ సంబరాలు చేసుకున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను రైతులు ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. ప్రకృతిని పూజించడమే సంక్రాంతి ఉద్దేశ్యం. భోగి పండుగ రోజు పాత వస్తువులను వీధుల్లోని చుట్టుపక్కల ఇళ్ల వారు ఒక చోటుకి వేసి అగ్గిపెట్టడం చలికాలంలో మంటలను వేసి భోగి మంటల చుట్టూ మహిళలు, పురుషులు నృత్యం చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఇంటికి రావడమే ఈ సంక్రాంతి ఉద్దేశ్యం, వేకువ జామునే స్నానం ఆచరించి ఈ పండుగల్లో పాల్గొంటారు. సాయంత్రం భోగి పళ్లు చిన్నారులపై వేయడంతోపాటు ఆటబొమ్మలను అలంకరించి పూజించారు. భోగిఅంటే భాగ్యమని అని రైతులకు, ప్రకృతి స్పందించిన వేళ ప్రకృతిని ఘనంగా పూజించడం మనసంస్కృతి సాంప్రదాయం.నదులను, పంటలను, పంటలకు సాయపడిన మూగజీవాలను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత.

పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భోగి మంటల్లో విద్యుత్ బిల్లుల ధగ్ధం.

కళ్యణదుర్గం టౌన్, జనవంరి 12 ప్రభాతవార్త:

బోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దగ్ధం చేస్తున్న దృశ్యం.

కళ్యాణదుర్గం పట్టణంలోన స్థానిక అనంతపురం రోడ్డులో భారత కమ్యూనిష్ట్ పార్టీ (మార్క్సిస్ట్) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని కోరుతూ భోగి మంటల్లో విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా భోగి మంటల్లో విద్యుత్ బిల్లుల దహనం చేయడానికి సిపిఎం పార్టీ పిలుపునిచ్చిందన్నారు. అందులో భాగంగా కళ్యాణదుర్గం విద్యుత్ చార్జీలను తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం రూ.17వేల కోట్లు విద్యుత్ చార్జీలను భారీగా పెంచిందన్నారు. వినియోగదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి విద్యుత్ చార్జీలను మరో సారి పెంచడానికి విద్యుత్ రెగులేషన్ కమీషన్ తిరిగి ప్రతిపాదనలు చేసిందన్నారు. దీని వల్ల మరింతగా భారాలు వినియోగదారులపై పడే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో విద్యుత్ వినియోగదారులతో సంక్రాంతి పండుగ జరుపుకోవడంలో భాగంగా భోగి మంటలలో విద్యుత్ బిల్లులను దహనం చేయడం జరిగిందన్నారు.

చికిత్సకు ఆర్థిక సహాయం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 13 ప్రభాతవార్త:

ఆర్థిక సహాయం అందిస్తున్న తెదేపా నాయకుడు

పట్టణంలోని 23వ వార్డు న్యూ ఎస్సీ కాలనీ నందు చిట్టెమ్మ తండ్రి పేరు ఆదినారాయణ నివాసము ఉంటున్నారు. చిట్టెమ్మ అను మహిళకు లివర్ చెడిపోవడం వల్ల హాస్పిటల్ కూడా పోలేని పరిస్థితి అనంతపురంలోని వాళ్ళ అక్క వాళ్ళ ఉంటిలో ఉన్నారు. వారి కుటుంబ సభ్యులు స్థానికంగా 23వ వార్డు నందు ఉన్నటువంటి టిడిపి నాయకులకు సమస్యను తెలియజేయడం జరిగింది. ఈ సమస్యను తెలుసుకున్నటివంటి టిడిపి నాయకులంతా కలిసి అనంతపురంలోని వాళ్ళ అక్క వాళ్ళ ఇంటికి వెళ్ళి ఆర్థిక సహాయం కింద రూ.5,000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రజల వైపా, లేకా అధాని వైపో సమాధానం చెప్పాలి.

.. సిపిఎం మండల కార్యదర్శి లోకేష్

డి.హీరేహాళ్, జనవరి 13 ప్రభాతవార్త:

నిరసన తెలియజేస్తున్న సిపిఎం మండల కార్యదర్శి తదితరులు

కూటమి ప్రభుత్వం ప్రజల వైకా లేక ఆదాని వైపో సమాధానం చెప్పాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్.లోకేష్ పేర్కొన్నారు. సోమవవారం బోగి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై, కార్మికులపై పెంచుతున్న విద్యుత్ చార్జీలు పెంపుదలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో భోగి మంటలను వెలిగించి, ఆ భోగి మంటల్లో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ బిల్లులను వేసి దహనం చేసి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తక్షణమే పెంచిన విద్యుత్‌చార్జీలను తగ్గించాలని, ఆర్థిక నేరస్థుడైన ఆదానితో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న స్మార్ట్ మీటరన్ల ఏర్పాటు ఒప్పందాన్ని తమిళనాడు రాష్ట్రం ప్రభుత్వం తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆదానితో చేసుకున్న స్మార్ట్‌న్ట మీటర్ల ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలని నినాదాలు చేసూనత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్.లోకేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అవలంబించిన విధానాలనే ఈ ప్రభుత్వం కూడా అవలంబిసూనత ప్రజలపై విద్యుత్ భారాలను మోపడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే ఎటువంటి విద్యుత్ చార్జీలను పెంచబోమని, అవసరమైతే పెంచిన విద్యుత్‌చార్జీలను తగ్గిస్తామని చెప్పినటువంటి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆచరణలో మాత్రం ఇచ్చిన హామీని పక్కన పెట్టి ప్రజలపై, కార్మికులపై, కష్టజీవులపై విపరీతమైన విద్యుత్ భారాలను మోపుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, లింగన్న, హనుమంతు, ఎర్రిస్వామి, నాగరాజు, గవిసిద్ద, నాగేంద్ర, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

భూమికోల్పోయిన రైతులకు నిధులు మంజూరు



ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

బెలుగుప్ప, జనవరి 13 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలకేంద్రంలో హంద్రీనీవా 36వ ప్యాకేజీ కింద భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం నిధులు మంజూరయ్యాయని, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విలేకర్లతో మాట్లాడారు. భూములు కోల్పోయిన రైతులకు 99.54 లక్షలు మంజూరయ్యాయన్నారు. 2019లో లోపల భూములు కోల్పోయిన రైతులకు ఒక్క రూపాయి కూడా చెల్లించ లేదని ఎన్నో సార్లు మొర పెట్టుకున్నా కూడా ఏమి చేయలదన్నారు. టిడిపిప్రభుత్వం రాగానే ఆరు నెలల్లోనే రైతులకు నష్ట పరిహారం చెల్లించడంలో ముందుందని తెలిపారు. ఉరవకొండ నియోకవర్గానికి 16 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీకీ మరింతగా కష్టపడాలి

..వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య.

సమావేశంలో మాట్లాడుతున్న తలారి రంగయ్య తదితరులు.

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 13 ప్రభాతవార్త:

వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల విడుదల చేసిన జిల్లా కమిటీలో కళ్యాణదుర్గం నేతలకు సముచిత కల్పించిన విషయం విదితమే. కళ్యాణదుర్గంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ సమన్వయ కర్త తలారి రంగయ్య పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పెస్వామి వివిధ హోదాల్లో కమిటీలో చోటు దక్కించుకున్న అధికారు ప్రతినిధి ముదిగల్లుకు చెందిన గోపారం శ్రీనివాసులు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కోనాపురం గంగాధరజ జనరల్ సెక్రెటరీ ములకలనూరు బోయ తిమ్మరాయుడు, ఆర్గనైజేషనల్ సెక్రెటరీ తలారి సత్యప్ప, యాక్టివిటీ సెక్రెటరీ పి.ఆనంద్ చౌదరిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపార్టీ సీనియర్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో..

- ఎద్దులబండెక్కి..సై సై అన్న శేఖరుడు

గోరంట్ల, జనవరి 13 ప్రభాతవార్త

సంబరాల్లో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు

ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర విద్య, వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆధ్వర్చంలో మకరసంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా కాలేజి గ్రౌండ్‌లో సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు, సాంప్రదాయబద్ధంగా ఎద్దులబండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు జిఎం శేఖర్, బిజెపి నాయకులు, ధర్మవరం ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొట్టు శ్రీనివాసులు, గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు

గుత్తి, జనవరి 13 ప్రభాతవార్త

విద్యుత్ బిల్లులను దగ్ధం చేస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తిఆర్ ఎస్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సోమవారం భోగి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. అయితే సిపిఎం పార్టీ మండల కన్వీనర్ నిర్మల ఆధ్వర్యంలో భోగి పండుగను నిరసనగా చేసుకున్నారు. వీరారెడ్డికాలనీలో భోగి మంటలు వేసి ప్రజలపై పెనుభారం మోపుతున్న విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ నిరసనగా విద్యుత్ బిల్లులను దహనం చేశారు. అదేవిధంగా శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మాసినేని గ్రాండ్ హై స్కూల్, కెఎస్‌కె విద్యా సంస్థల్లో భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి కాలనీల్లో సందడి నెలకొంది. ఇళ్ల ముందు వేసిన రంగవల్లులు ప్రజలను ఆకట్టుకున్నాయి.

ముగిసిన జేవిఎస్ అంత్యక్రియలు

జేవిఎస్ వైసీపీ నేత వేణురెడ్డి నివాళి

వొంటిపోయి తరువాయి... కప్పారు. పట్టణ ప్రధాన వీధిలో సాగిన అంతిమయాత్ర కు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాదుచెట్టి కులస్తులు, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. సాధుచెట్టి ప్రతినిధులు బాచి, జిసి శ్రీధర్, జిసి రమేష్, మునిరాజ్, మంగేష్, మంజునాథ్, ఈడిగ రామకృష్ణప్ప, బ్యాంక్ శివ, అజంతా శేఖర్, అశోక్, గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంతిమయాత్ర దృశ్యం

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలవ

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ

డి.హీరేహాళ్, జనవరి 13 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప మనవడు నాయకుల గర్విక్ కృష్ణసాయి జన్మదిన వేడుకలోన్ల పాల్గొని దీవించారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి స్వగృహంలో ఆయన పెద్ద కుమారుడు హరీష్‌కుమార్, భారతీ దంపతుల కుమారుడు మొదటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కాలవ ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారనికి జన్మదినశుభాకాంక్షలు తెలిపి నిండునూరేళ్లు జీవించాలని దీవించారు. బండి మనవడి జన్మదిన వేడుకల్లో మిత్రులు, ఆప్తులు, స్నేహితులు, బంధువులు, ఆయన అబిమానులు అధిక సంఖ్యలో పాల్గొని చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ చల్లగా జీవించాలని దీవెనలు అందించారు. ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నవారికి బండి కుటుంబ సభ్యులు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ జన్మదినం వేడుకలోన్ల ఎమ్మెల్యే కాలవ వెంటనే తెదేపా పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు, బండి చిన్న, కన్వీనర్ హనుమంతరెడ్డి, పూజారి తిప్పయ్య, తెదేపా మాజీ కౌన్సిలర్ రామాంజినేయులు, మాజీ తెదేపా మండల కన్వీనర్ మాకాశి వెంకటేశులు, వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారులు రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, బొమ్మనహాళ్ వాల్మీకి సంఘం అధ్యక్షులు వన్నప్ప, ఉప కార్యదర్శి నారాయణస్వామి, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, కొండగల్ రుద్ర, ఉప కోశాధికారి పైతోట రఘు, సభ్యులు పల్లేపల్లి వెంకటేశులు, అజయ్‌టైలర్ రఘు, గుండ మేస్త్రి మారెన్న, పై తోట ముత్తయ్య, సిద్దలింగప్ప, లాలుస్వామి, రిటైర్డ్ డిసిటిఓ రామాంజినేయప్రసాద్, రిటైర్డ్ డిప్యూటి తహసీలానదర్ రామకృష్ణయ్య, వ్యాఐపారవేత్త నర్సారెడ్డి, రిటైర్ రైల్వే ఎస్సై నాయకుల రామన్న, రిటైర్డ్ ఆర్మి ఉద్యోగి వాల్మీకి జోగప్ప, సీఐ బోయ శేఖర్, రాయదుర్గం ఎస్సై దొమ్మల బాలరాజు, ఖజానా శాఖ ఉద్యోగి హనుమాన్ జిరావు, సాఫ్ట్వేర్ పవన్, నాబార్డ్ జిల్లా మేనేజర్ లోహిత్, న్యాయవాధులు లోకానంద, సూర్యజాన్సన్, మిత్రులు పైగిరి హమాలీ యూనియన్ అధ్యక్షులు కురుబ గురుమాల్ శ్రీనివాసులు, చిరు వ్యాపారి గాజుల బీమరాజులు, వడ్డే వెంకటేశులు, స్టోర్ డీలర్ల సంఘం అధ్యక్షుడు దాసరి సత్తి, ఆ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్

గుంతకల్లు, జనవరి 13 ప్రభాతవార్త

లేఅవుట్‌ను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

గత ప్రభుత్వాల హయాంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ అన్నారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో దోనిముక్కల ప్రాంతంలో పేదలకు ఇచ్చిన లేఅవుట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ 2014-19 మధ్యకాలంలో టిడిపి ప్రభుత్వ హయాంలో, అనంతరం వైకాపా హయాంలో వేలమంది పేదలకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. వీటిలో కొంత మంది ఇళ్లు నిర్మించుకోగా మరి కొంత మంది ఆర్థిక ఇబ్బందులతో ఇళ్లు నిర్మించుకోలేకపోయారన్నారు. అలాంటి ఖాళీ స్థలాలను కొంత మంది కబ్జా చేశారని ఆరోపించారు. కబ్జాకు గురైన స్థలాలపై రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వమైనా నిరుపేదలకు 2 సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణాలకు 4 లక్షలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, నాయకులు ఎస్ఎండి గౌస్, రామురాయల్, తలారి సురేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా కట్టుదిట్ట చర్యలు

-జిల్లా ఎస్పీ వి.రత్న.

పుట్టపర్తి, జనవరి 13, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ వి.రత్న

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. జిల్లాలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే జూదాలు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టే విధంగా గట్టి చర్యలు తీసుకున్నామన్నారు. సంక్రాంతి పండగ పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ముందస్తుగా జిల్లాలో పోలీసు అధికారులకు సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడంతో అసాంఘిక కార్యకలాపాలు కట్టడికి విస్తృతంగా చర్యలు తీసుకుంటున్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శించి, గ్రామ పెద్దలు, స్థానికులతో సమావేశాలు ఏర్పాటు చేసి, సంక్రాంతి పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహించ వద్దని, అవగాహన కల్పించారు. సంక్రాంతి పండగను సంప్రదాయ రీతిలో నిర్వహించు కోవాలని, పోలీసుశాఖకు సహకరించాలని ప్రజలను కోరామన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేయడం జరిగిందన్నారు.గ్రామ శివార్ల ప్రాంతాల్లో డ్రోన్స్ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందన్నారు.

నేడు పోలీస్ శాఖ, అమ్మ తొలి దైవం సంస్థ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం సాయంత్రం 6.30 గంటల నుండి ఉరవకొండ పోలీసు గ్రౌండ్లో ఉరవకొండ పోలీసు శాఖ, అమ్మ తొలి దైవం సాంస్క్ృతిక, సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో శాస్త్రీయ, సినీ నృత్యాలతో కూడిన సాంస్క్ృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ విషయమై ఉరవకొండ పోలీస్ శాఖ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. సాంస్క్ృతిక కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

09ATP27_09ATP27.qxd 13-01-2025 PM 11:24 Page 1

ప్రజా సమస్యలను పరిష్కరింపచేయడమే పోరాటం

- సిపిఐ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

బత్తలపల్లి, జనవరి 13 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు, వ్యక్తిగత సమస్యలను ప్రభుత్వము, అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింప చేయడమూ పోరాటమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్ ముద్రించిన క్యాలెండర్లను ఏపీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్,నియోజక వర్గ కార్యదర్శి మధు,చేనేత కార్మికసంఘ రాష్ట్రఅధ్యక్షుడు జింకాచలపతి తదితరులు నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సిపిఐ నాయకులు క్యాలెండర్ను ముద్రించడం వాటిని అన్ని కార్యాలయాలు ప్రజల చెంతకు చేర్చడమంటే పార్టీని ప్రజల చెంతకు చేర్చడమేనన్నారు. ముఖ్యంగా రైతాంగ సమస్యలపై రైతు సంఘం నాయకులు అలుపెరగని పోరాటం చేయాలని వారుసూచించారు.అనంతరం నూతనక్యాలెండర్ను ఆవిష్కరించారు. సంక్రాంతి పర్వదినంసందర్భంగా సిపిఐ నాయకులు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు సంయుక్తంగా కేక్కటచేసి సంక్రాంతిసంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు మదనాపు రాము,నెట్టెం మల్లికార్జున,మదనాపు శ్రీనివాసులు, జాంపుల అజయ్ చౌదరి,వెంకటచౌదరి, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్,ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కమతం కాటమయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుళ్ళయప్ప,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నాగభూషణ,సన్న పెద్దన్న, సత్యప్ప,రామదాసు, వెంకటప్ప ఆదెప్ప,నాగరాజు ఏఐటీయూసీ నాయకులు ఎర్రంశెట్టి రమణ, హమాలి యూనియన్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

భోగి మంటల్లో కరెంటు బిల్లులు తగలబెట్టిన సీపీఎం

-విద్యుత్ చార్జీల పెంపుపై వినూత్న నిరసన

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

భోగి మంటల్లో కరెంటు బిల్లులను తగలబెడుతున్న సీపీఎం నాయకులు

కరెంటు చార్జీల పెంపును నిరశిస్తూ సీపీఎం పార్టీ సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం ముందు భోగి మంటల్లో కరెంటు బిల్లులకు వేసి తగలబెట్టి వినూత్నంగా నిరసన తెలిపింది. రాష్ట్ర పార్టీ మేరకు నిర్వహించిన కార్యక్రమానికి సంబంధించి పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి ఎ.రంగారెడ్డి తదితరులు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ప్రజలపై విద్యుత్ చార్జీల భారం అధికమైందని తాము అధికారంలోవస్తే ఒక్కపైసా భారం వేయకుండా చార్జీల భారాన్ని తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం 6 నెలల వ్యవధిలోనే రెండు విడతల్లో 15,000 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారాన్ని సామాన్య మధ్యతరగతి ప్రజలపై మోపారన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతోనే సతమతమవుతున్న ప్రజలపై విద్యుత్ చార్జీల భారం కూడా మోపడంతో వారి కష్టాలు వర్ణణాతీతంగా మారాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మురళి, వీరాంజినేయు లు, రవికుమార్, వెంకటేశులు, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

-ఘనంగా లయన్స్క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న లయన్స్క్లబ్ ప్రతినిధులు

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

లయన్స్క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతిను సోమవారం ఉరవకొండ లయన్స్క్లబ్ ఘనంగా నిర్వహించింది. పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో మెల్విన్ జోన్స్ చిత్రట్నా ఉంచి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం రోగులకు పండ్లు బ్రెడ్లను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ తోటివారికి, సమాజానికి సేవ చేయాలన్న తలంపుతో మెల్విన్జోన్స్చే స్థాపించబడిన లయన్స్క్లబ్ నేడు ప్రపంచ దేశాల్లో వేలాది శాఖలుగా విస్తరించి ఉచిత ఆరోగ్య శిబిరాలు, పేద విద్యార్థులు, క్రీడాకారులకు ప్రోత్సహకాలు అందిస్తున్నదన్నారు. సమాజ శ్రేయస్సు కోసం తమ సొంత నిధులను వేచ్చిస్తూ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తినిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎం.సి.జయకృష్ణ, కార్యదర్శి బి.జాబీర్, కోశాధికారి బి.నగేష్బాబు, ప్రతినిధులు యేళ్ల ప్రభాకర్నాయుడు, జి.కె.శ్రీధర్, కొమ్మసాని బాలచంద్ర, టి.గణేష్బాబు, జి.గంగాధర్, బి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండలో ఉత్సాహంగా 'భోగి' వేడుకలు

-భోగి మంటలవద్ద చిన్నా, పెద్ద సందడి

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

భోగి మంటలవద్ద జనం

సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం భోగి వేడుకలు ఉత్సాహంగా, వైభవంగా జరిగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వాడవాడల్లో చిన్నా పెద్దలు కలిసి తెల్లవారుజామున పాత వస్తువులతో భోగి మంటలువేసి కేరింతలు కొడుతూ సందడి చేశారు. అనాదిగా వస్తున్న నమ్మకం ప్రకారం రేగుపండ్లు, చెరకు ముక్కలు, బియ్యం, నువ్వులు, చిల్లర నాణేలు కలిపి కొత్త బట్టలు వేసి పిల్లలకు తలపై నుండి బోగిపండ్లు పోశారు. మహిళలు, బాలికలు తెల్లవారుజామునే లేచి ఇండ్లముందుర కళ్లాపిచల్లి రంగు రంగుల ముగ్గులు వేశారు. సాంప్రదాయ వంటలను వండుకొని కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి ఆనందంగా గడిపారు.

మంత్రి పయ్యావుల కేశవ్ పండగవేళ రైతుల కళ్లల్లో ఆనందం నింపారు

- గ్రామంలోని 40 మంది రైతులకు రూ.3.08 కోట్ల పరిహారం

- లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప

హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు 16.07 కోట్ల రూపాయలు పరిహారం విడుదల చేయించి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంక్రాంతి పండుగవేళ రైతుల కళ్లల్లో ఆనందం నింపారని లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు బోదపాటి గోవిందప్ప కొనియాడారు. హంద్రనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువకు భూములిచ్చిన రైతులకు మంత్రి పరిహారం విడుదల చేయించిన సందర్భంగా సోమవారం సాయంత్రం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. హంద్రీనీవా కాలువ ద్వారా లత్తవరం, షేక్షానుపల్లి గ్రామాల్లోని చెరువులకు నీటిని అందించి ఆయా గ్రామాలను సస్యశామలం చేయాలన్న బృహత్తర సంకల్పంతో నాడు మంత్రి పయ్యావుల కేశవ్ భూసేకరణ చేపట్టి పిల్ల కాలువను తవ్వించారన్నారు. నాడు 40 ఎకరాల భూములిచ్చిన లత్తవరం గ్రామానికి చెందిన 26 మంది రైతులకు ఎకరాకు 9లక్షల రూపాయల ప్రకారం 3.08 కోట్ల రూపాయల పరిహారాన్ని రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ నేతృత్వంలోని కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 6 నెలల వ్యవధిలోనే నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయించారన్నారు. వ్యవసాయం, రైతులపట్ల తనకున్న చిత్తశుద్ధిని మంత్రి పయ్యావుల కేశవ్ మరోమారు నిరూపించుకున్నారన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో రైతులకు రావాల్సిన పరిహారం బకాయిల గూర్చి ఎవరూ పట్టించుకోలేదని ఈ సందర్భంగా బోదపాటి గోవిందప్ప విమర్శించారు.

పుణ్ణమి వెనుక ముందు గుప్త నిధుల తవ్వకాలకు అన్వేషిస్తుంటారు జాగ్రత్త

అగళి, జనవరి 13 ప్రభాతవార్త

పుణ్ణమి రోజు వెనుక ముందు, అమావాస్య వెనుక ముందు ప్రత్యేకంగా గుప్త నిధుల తవ్వకం దారులు పురాతన దేవాలయాలను అన్వేషించడం, తవ్వడం జరుగుతుంది. అందుకే పోలీసులు జాగ్రత్త అని ప్రజలు అంటున్నారు. గత మూడు రోజుల క్రితం ఉల్లేకెర సమీపంలో ఒక పురాతన దేవాలయంలో గుప్త నిధుల తవ్వకం దారులు అక్కడి రాళ్లను పెకిలించారు. అదే విధంగా మండల కేంద్రంలో ఉన్న పురాతన శంకరేశ్వర స్వామి దేవాలయంలో ఇప్పటికీ మూడు సార్లు గుప్త నిధుల తవ్వకం దారులు తవ్వకాలు జరిపారు కానీ ఫలితం దక్కలేదు. శంకరేశ్వరస్వామి చాలా మహిమ గలది కనక గత 20 సంవత్సరాల క్రితం గుప్త నిధుల తవ్వకంలో పాల్గొన్న ముగ్గురు పోలీసులు, ఇతరాత్ర ఇద్దరు గుప్త నిధుల తవ్వకానికి పోయి మృత్యువాత పడ్డారు. రక్తాలు క క్కుకుని చనిపోయిన ఉదంతాలు ఉన్నాయి. గత నాలుగు సంవత్సరాల క్రితం శంకరేశ్వరస్వామి దేవాలయంలో హైదరాబాద్, కర్నూలు, తదితర ప్రాంతాలకు చెందిన గుప్త నిధుల తవ్వకం దారులు తవ్వడానికి ప్రయత్నిస్తుండగా పట్టుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. అందుకే పోలీసులు అప్రమత్తంగా ఉండి పురాతన శంకరేశ్వరస్వామి దేవాలయంలోపల బయట తవ్వకాలు జరపకుండా గస్తీ తిరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు అంటున్నారు. గుప్త నిధుల తవ్వకం దారులు శంకరేశ్వరస్వామి బయట పెట్టిన ఒక రాతి విగ్రహాన్ని ఎత్తుకెళ్లారు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. అదే విధంగా రామాపురం, సీతారామాంజినేయస్వామి పురాతన దేవాలయంలో కూడా గత 15 సంవత్సరాల క్రితం తవ్వకాలు జరిపారు. రామనపల్లి ఆంజినేయస్వామి దేవాలయం సమీపంలో మధూడి, పాత బడిన దేవాలయం వద్ద తవ్వకం దారులు తవ్వకాలు చేశారు. అదే ఇనగలూరు సమీపంలో పురాతన దేవాలయం వద్ద గుప్త నిధుల తవ్వకం దారులు తవ్వకాలు జరిపితే అక్కడ గుప్త నిధులు దొరికాయని ఇత్తడి పాత్రలో బంగారపు ఇటుకలు దొరికాయని ప్రచారం జరిగింది. అగళి మండలంలో పురాతన దేవాలయాలపై గుప్త నిధుల తవ్వకం దారులు అప్పుడప్పుడు వేటను కొనసాగిస్తున్నారు. కావున పోలీసులు అప్రమత్తంగా ఉండి గుప్త నిధుల తవ్వకం దారులపై ఒక కన్ను వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు అంటున్నారు.

రోగులతో కిటకిటలాడిన ప్రభుత్వ ఆసుపత్రి..!

-జ్వరం, దగ్గు, జలుబు తలనొప్పి కేసులే అధికం

ఓపీ గదులవద్ద వైద్యం కోసం వేచివున్న రోగులు

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి సోమవారం రోగులతో కిటకిటలాడుతూ కనిపించింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి వందలాది మంది జ్వరం, దగ్గు, జలుబు, తలనొప్పితో భాధపడుతూ చికిత్స కోసం తరలిరావడంతో ఆసుపత్రిలోని ఓపీ గదులు, ల్యాబోరేటరిలవద్ద రోగులు బారులుతీరి కనిపించారు. చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ విజృంభించి బాధితుల సంఖ్య రోజు రోజుకీ పెరిగిపోయి దేశంలో కూడా అక్కడక్కడ వైరస్ కేసులు నమోదైన వేళ జ్వరం, దగ్గు, జలుబుతో వచ్చే రోగులకు వైద్యులు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయిస్తున్నారు. హెచ్ఎంపీవీ వైరస్పట్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ఇది ఫ్లూ లాంటిదేనని కోవిడ్ తరహా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు రోగులకు సూచిస్తున్నారు.

ఇద్దరు దొంగలు అరెస్ట్

-5 మోటర్సైకిళ్లు, 35 గ్రాముల బంగారం స్వాధీనం

గుంతకల్లు, జనవరి 13 ప్రభాతవార్త

పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 5 మోటర్సైకిళ్లు, 35 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సిఐ ప్రవీణ్కుమార్ తెలిపారు. సోమవారం కసాపురం పోలీసుస్టేషన్లో ఎస్ఐ టిపి వెంకటస్వామితో కలిసి ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. గుత్తి పట్టణం మారుతినగర్, సుందరయ్యకాలనీలకు చెందిన మోతేరాజేష్, మాల ప్రవీణ్కుమార్లు గుంతకల్లు పట్టణం, కసాపురం పోలీసుస్టేషన్ల పరిధిలోని వివినగర్, రైల్వే క్వార్టర్స్, బాబు జగజ్జీవన్రామ్ కాలనీల్లో మహిళల మెడలోని బంగారు తాళిబొట్ల చైన్లను దొంగలించడం జరిగిందన్నారు. అలాగే గుత్తి పట్టణంలో 5 మోటర్సైకిళ్లను చోరీ చేసినట్లు విచారణలో తేలిందన్నారు. వీటి విలువ 5.90 లక్షల రూపాయలు వుంటుందని సిఐ తెలిపారు. ముద్దాయిలను ఉదయం కసాపురం రోడ్డు భగత్సింగ్నగర్ అయ్యప్పస్వామి దేవాలయం వెనుక అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసు ఛేదింపులో ప్రతిభ కనబరిచిన హెడ్కానిస్టేబుళ్లు సుంకన్న, వెంకటేష్, కానిస్టేబుళ్లు జాఫర్, కిషోర్కుమార్, భూపతి, రాఘవేంద్ర, నాగేశ్వరరావు, అంజి, మిగిలిన సిబ్బందిని సిఐ అభినందించారు.

స్వాధీనం చేసుకున్న మోటర్ సైకిళ్లను చూపుతున్న పోలీసులు

ఉరవకొండలో 'సంక్రాంతి' కొనగోళ్ల సందడి

-పప్పుశెనగ, కంది దిగుబడి బాగుండటంతో రైతుల్లో ఆనందం

-గణనీయంగా పెరిగిన నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

ఉరవకొండ క్లాక్టవర్ సర్కిల్లో పండుగ కొనుగోళ్ల సందడి దృశ్యం

ఉరవకొండలో సరాదాల సంక్రాంతి పండుగ కొనగోళ్ల సందడి కనిపించింది. గత ఏడాది ఖరీఫ్ పంట కాలంలో సాగు చేసిన వేరుశెనగ పంట కంటే రబీ పంట కాలాల్లో సాగు చేసిన కంది, పప్పుశెనగ పంటల దిగుబడి ఆశాజనకంగా ఉండి రైతులు సంతోషంగా ఉండటంతో పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ సోమవారం పండుగ సందడి కనిపించింది. కొత్త ధాన్యాలు, పంటలు ఇళ్లకు చేరి ధాన్యలక్ష్మి కళకళలాడుతుంటే ఇంటి ముంగిట్లో కళ్లాపి చల్లి రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలుపెట్టి, రకరకాల సంప్రదాయక పిండి వంటలు వండుకుని కుటుంబమంతా ఆరగించి అంగరంగ వైభవంగా జరుపుకునే 3 రోజుల పండుగపై ధరల పెరుగుదల తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు తెలుస్తోంది. గోరుచుట్టుపై రోకటిపోటు అన్న చందంగా నిత్యవసర ధరలు సైతం విపరీతంగా పెరిగిపోవడంతో 'ఏం కొనేటట్టు లేదు..ఏం తినేటట్టు లేదు'...అన్న చందంగా తయారైంది సామాన్య, మధ్య తరగతి ప్రజల పరిస్థితి. ఉప్పు, పప్పులతో మొదలు కూరగాయల ధరలు కూడా చుక్కలనంటాయి. భోగి పండుగ రోజు కావడంతో ఉరవకొండ టవర్క్లాక్, తెలుగుతల్లి, పొట్టి శ్రీరాములు విగ్రహ సర్కిళ్లలో జనం రద్దీ కనిపించింది.

కనుమరుగవుతున్న సంప్రదాయాలు : భోగభాగ్యాల సంక్రాంతి పండుగ అంటే ప్రధానంగా అందరికీ గుర్తుకు వచ్చేది ఇంటి ముంగిటవేసే రంగు రంగుల ముగ్గులు, గంగిరెద్దుల నృత్యాలు. అయితే పట్టణాలమాట అటుంచితే పల్లెల్లోనూ వాటి ఊసే నేడు కనబడటంలేదని చెప్పాలి. ఇంటి ముంగిట కల్లాపి చల్లడం, ముగ్గులు పెట్టడం ద్వారా ఇంటిలోకి క్రిమి కీటకాలు రావని చెబుతారు. అయితే నేటి ఆధునిక సమాజంలో పశు సంపద తగ్గిపోయి పేడ దొరకడం లేదంటూ దుకాణాల్లో లభించే పేడనీళ్ల తరహాలో ఉంటే రంగునీళ్ల ప్యాకెట్ను కొని నీళ్లు కలిపి కల్లాపి చల్లుకుంటున్నారు. అంతే కాకుండా పేరుకుమాత్రం ముగ్గులుపెట్టినా గొబ్బెమ్మల ఊసే లేకుండా పోతోంది. ఇక గంగిరెద్దుల నృత్యాలు, హరిదాసుల గానాలు కాలక్రమేనా కనుమరుగైపోయాయనే చెప్పాలి. ఆధునీకత కొంత పుంతలు తొక్కుతున్నవేళ అనాధిగా వస్తున్న సాంప్రదాయలు అంతరించి పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉంది.

మహిళ హత్య కేసులో నిందితుల పట్టివేత

- రూ.3.85 లక్షల నగదు, 35 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

హత్య కేసులో పట్టుబడిన నిందితులను చూపుతున్న సిరుగుప్ప పోలీసులు

బళ్లారి, జనవరి13, ప్రభాతవార్త;

జిల్లాలోని సిరుగుప్ప తాలూకా హచ్చొల్లి పోలీస్స్టేషన్ పరిధిలోని ఒత్తుమురణి గ్రామంలో ఈనెల 9వ తేదీన జరిగిన మహిళ హత్య కేసులో నిందితులిద్దరినీ అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి రూ.3.85 లక్షల నగదుతో పాటు 35 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీన పరుచుకున్నారు. జిల్లా ఎస్పీ డా.శోభారాణి విడుదల చేసిన ప్రకటనలో తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హచ్చొల్లి పోలీస్స్టేషన్ పరిధిలో ఒత్తుమురణి గ్రామంలో ఈనెల 9వ తేదీన జొన్న పొలంలో ఓ మహిళ మృతిచెంది పడి ఉన్న సమాచారం తెలుసుకున్న పోలీసులు తక్షణమే అక్కడకు చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మహిళపై కత్తి పోట్లు ఉన్నట్లు గుర్తించి, ఆమె హత్యకు గురైనట్లు తెలుసుకున్నారు. సిరుగుప్ప డీయస్పీ వెంకటేష్ నేతృత్వంలో సీఐ హనుమంతప్ప, హచ్చొల్లి పోలీస్స్టేషన్ ఎస్ఐలు శశిధర్, కుమారస్వామి, సిబ్బంది మహమ్మద్యూనుస్, మంజునాథ్ సూగూరేష్, ఘనమూర్తి, బాలచంద్రరాథోడ్, రామిరెడ్డి, అమరేష్, బసవలింగ, మహిళా పోలీసులు శ్రీదేవి, శిల్పాంజలి, ముదుకయ్య, గంగూలి, మల్లన్నగౌడ తదితరుల బృందం కార్యాచరణ జరిపి హత్యకు గురైన మహిళను ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా కౌతాళం మండలం సులేకేరికి చెందిన బసమ్మ(56)గా గుర్తించారు. సదరు మహిళను హత్య చేసిన నిందితులైన బంగి ఉసేని, పార్వతిలుగా గుర్తించారు. బంగి ఉసేని కౌతాళం మండలం బాపురం గ్రామానికి చెందినవాడు కాగా, పార్వతిది కౌతాళం మండలం బంటకుంట గ్రామానికి చెందిన వారుగా ఎస్పీ తెలిపారు. హత్యకు గురైన మహిళ బసమ్మ వద్ద నగదు డబ్బు, ఒంటిపై ఉన్న నగలు దోచుకునే ఉద్దేశ్యంతో బసమ్మను భూమి విక్రయం చేద్దామని చెప్పి ఒత్తుమురణి గ్రామంలోని తన పొలం వద్దకు తీసుకెళ్లి బసమ్మ గొంతుపై చాకుతో పొడిచి హత్య చేసి ఆమె వద్ద ఉన్న నగదును, గొంతులో వేసుకున్న బంగారు ఆభరణాలను తీసుకుని పరారైనట్లు ఎస్పీ చెప్పారు. నిందితుల్ని సకాలంలో గుర్తించి అరెస్టు చేసిన సిరుగుప్ప, హచ్చొల్లి పోలీస్స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ డా.శోభారాణి ప్రశంసించారు.

శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో గోదాదేవి కళ్యాణం

గోదాదేవి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

గుంతకల్లు, జనవరి 13 ప్రభాతవార్త

స్థానిక రాజేంద్రనగర్లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భాస్కరరంగయ్య, ఉపాధ్యక్షులు శ్రీశైలం వెంకటేశ్వర్లు, రమేష్రెడ్డి, కార్యదర్శి నారాయణస్వామి, ప్రసాద కమిటీ చైర్మన్ జయంతి వెంకట్, సుదర్శన్బాబు, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర ఇవ్వాలంటూ రైతుల ప్రతిఘటన

డి.సి. కార్యాలయంలో ప్రతిఘటన చేస్తున్న రైతులు

బళ్లారి, జనవరి13, ప్రభాతవార్త;

రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సంయుక్త పోరాట కర్ణాటక సంస్థ ఆధ్వర్యంలో రైతులు సోమవారంనాడు డి.సి. కార్యాలయంలో ప్రతిఘటన చేపట్టారు. ఢిల్లీలో రైతుల పోరాటం చేసిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖీత పూర్వక హామీలను పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేశారు. ఆమరణ దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగజిత్సింగ్ దల్లేవాలాకు ఇచ్చిన హామీ మేరకు అన్ని పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల అన్ని రుణాలను మాఫీ చేయాలని, ఇతర డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ పంజాబ్-హర్యానా సరిహద్దులో రైతు నాయకుడు 70 యేళ్ల జగజిత్ సింగ్ దల్లేవాలా ఆమరణ నిరాహారదీక్ష జరుపుతున్నారన్నారు. ఈ దీక్ష 51వ రోజుకు చేరుకుంది. పూర్తిగా నీరసించిపోయిన ఆయనకు బీపీ నియంత్రణలోకి రాకపోవడంతో అపాయకర స్థితిలో ఉన్నట్లు, ఎప్పుడైనా ఆయన ప్రాణానికి విఘాతం కలగవచ్చని, రైతులపరంగా పోరాటం చేస్తున్న ఆయన స్థితికి కేంద్ర ప్రభుత్వమే కారణమవుతుందని కర్ణాటక ప్రాంత రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వి.ఎస్.శివశంకర్ ఆక్రోశం వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతుల డిమాండ్లు పరిష్కరించి, తమ నాయకుడు దల్లేవాలాను ఒప్పించి ఆసుపత్రిలో తగిన చికిత్స కల్పించాలన్నారు. ఈ మేరకు రాష్ట్రపతికి రాసిన వినతి పత్రాన్ని జిల్లాధికారి కార్యాలయం అధికారికి అందజేశారు. ఈ ప్రతిఘటనలో గోవింద్, సంగనకల్ కృష్ణ, అసుండి లేపాక్షి, వసంతకాళె, గురళ్లి రాజ, అరుణ, బిసిలహళ్లి హోన్నూరుస్వామి, యాల్పి ఎర్రిస్వామి, ఆంధ్రాళ్ మారెన్న తదితర వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

బళ్లారిలో మిర్చి మార్కెట్ ప్రారంభించండి

- బీజేపీ రైతు మోర్చా జిల్లాధ్యక్షుడు గణపాల్ ఐనాథ్రెడ్డి

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న బీజేపీ రైతుమోర్చా జిల్లా అధ్యక్షులు జి.ఐనాథ్రెడ్డి

బళ్లారి, జనవరి13, ప్రభాతవార్త;

బళ్లారి జిల్లాలో రైతులు అధికంగా వాణిజ్యపంట అయిన మిరపకాయలు పండిస్తున్నారని, మిరప విక్రయానికి అవసరమైన మార్కెట్ వ్యవస్థ లేకపోవడంతో రైతులు జిల్లా నుంచి దూరంగా ఉన్న ఇతర జిల్లాలకు వెళ్లి మిర్చి పంటను విక్రయిస్తున్నారని, దీనివల్ల రైతులకు రవాణా ఖర్చులు అధికమవడంతో పాటు మార్గమధ్యలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, రైతులు ఎంతో నష్టపోతున్నారని, దీనిని నియంత్రించేందుకు బళ్లారి జిల్లాలో ప్రభుత్వంచే త్వరలోనే మిర్చి మార్కెట్ను ప్రారంభించాలని బీజేపీ రైతుమోర్చా జిల్లా అధ్యక్షుడు జి.ఐనాథ్రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో సోమవారం పత్రికాగోష్ఠిలో మాట్లాడిన ఆయన బళ్లారి ఏపీఎంసీ మార్కెట్లో గొర్రెల సంతను ప్రారంభించాలని బళ్లారి జిల్లా రైతుల జీవనాడిగా ఉన్న తుంగభద్ర జలాశయానికి సమాంతర జలాశయాన్ని నిర్మించి నీటి సేకరణ చేసి రైతులకు మరింత అనుకూలమయ్యేవిధంగా నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. హిందువులు పవిత్రంగా భావించే గోవులను, గో సంతతిని రక్షించడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని ఆరోపించిన ఆయన రాష్ట్రంలో గోవులపై అమానుషరీతిలో దాడులు జరుగుతున్నాయని, వాటిని సమ్మరించే ప్రయత్నం జరుగుతుందని, దీనిని అడ్డుకోవాల్సిన ప్రభుత్వం అలక్ష్యం ప్రదర్శిస్తుందని తెలిపిన ఆయన, రాష్ట్రంలో బీజేపీ పాలన జరిగిన సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 15 జిల్లాల్లో గోశాలలు ప్రారంభించడం జరిగింది. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల భావాలకు విఘాతం కలిగించేరీతిలో గోశాలలకు కేటాయించే నిధులను కోత విధించి గోవులకు మేత లేకుండా చేసి వాటిని మూసివేసేలా కుట్ర పన్నుతున్నదన్నారు. రాష్ట్రంలో 1.10 కోట్ల పశువులు ఉన్నట్లు, వీటిని సంరక్షించడంతోపాటు పాల ఉత్పాదకులకు ఉత్తేజం కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం చాలినన్ని యోజనలు రూపొందించింది. ఈ కార్యక్రమాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందని ఆరోపించారు. గోవుల్ని అక్రమంగా వధ శాలలకు యథేచ్ఛగా తరలించే

04ATP13_04ATP13.qxd 13-01-2025 PM 11:00 Page 1

చంద్రబాబు పాలనతో సంక్షేమ స్వర్ణాంధ్ర ఆవిర్భావం - మంత్రి సవిత

పెనుకొండ జనవరి 13 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనతో ఆంధ్రప్రదేశ్ సంక్షేమ స్వర్ణాంధ్రగా ఆవిర్భవిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం జరిగిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమం అమలు చేస్తూనే మరోవైపు సంపద సృష్టికి అనేక పరిశ్రమలను ముఖ్యమంత్రి తీసుకొస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో రైతులు సహా అన్ని వర్గాల ప్రజల్లోనూ ఆనందం నెలకొన్నదన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెటుకునేలా పాలన సాగిస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినవి ధంగా మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు ఆమెతెలిపారు. తల్లికి వందనం పథకం కూడా అమలు చేయబోతున్నామన్నారు. రైతులకు అన్ని విధాలా మేలు కలిగేలా పాలన సాగిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం రాగానే రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాటా సాయం అందజే యనున్నట్లు తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ కింద త్వరలో పరికరాలు పంపిణీ చేయనున్నామని అన్నారు . రెవెన్యూ సదస్సులు, పొలం పిలుస్తోంది, పల్లె పండుగ పేరుతో రాష్ట్రంలో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. తద నంతరం విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి భోగి మంటల్లో పనికిరాని వస్తువులను కాల్చివేయడం సంప్రదాయం అన్నారు అందులో భాగంగానే రాష్ట్రం లో నెలకొన్న దుష్ట శక్తులు వ్యవస్థలను భోగిమంటల్లో దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు ఇప్పటికే రాష్ట్ర ప్రజలు దుష్ట వ్యక్తులను సైకో నాయకులను మంటల్లో కలిపి వేశారన్నారు మిగిలి ఉన్న చెత్త నాయకులను దగ్ధం చేయాలని అమె అన్నారు. కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ మండల కన్వీనర్ సిద్దయ్య రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు త్రివేంద్ర నంజుండ ద్వాక్రా రామాంజనేయులు నరేంద్ర చంద్ర కాంతమ్మ చంద్రమోళి వెంకటరమణ డివి ఆంజనేయులు నీరుగంటిచంద్ర పాల్గొన్నారు

సభలో మాట్లాడుతున్న మంత్రి సవిత

ఈ నెల 18న లెజెండ్రి బెల్డ్ డొనేషనల్ క్యాంప్ : ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, జనవరి 13 ప్రభాతవార్త:

స్వర్గీయ్య ఎన్‌టిరామారావు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రేయోరాజ్యం కోసం పునాధులు వేసిన మహానుభావుని వర్ధంతి సందర్భంగా ఈ నెల 18న లెజెండ్రి బెల్డ్ డొనేషన్ ఏర్పాటు చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన నివాసంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన లెజెండ్రి బెల్డ్ డొనేషన్ క్యాంపు దాదాపు 500మంది నుండి రక్తదానం సేకరించి ఆపదలో ఉన్న బాదితులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఎన్‌టిఆర్ ట్రస్ట్ ఆధ్వర్య ంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో 30వేల మంది దాతల నుండి రక్తాన్నిసేక వరించనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు భువనేశ్వరీ తెలిపినట్లు ఆయన పేర్కొ న్నారు. గతంలో కూడా అనేక సార్లు లెజెండ్రి బెల్డ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు, గత ఏడాది మాత్రం ఎన్నికలు ఉన్నందున చేయలేదని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యునతి కోసం కృషి చేసిన మహనీయుడని, తెలుగు రాష్ట్రాల్లో విప్లవాత్మకమైన రాజకీయ నిర్ణయాలకు ఆధ్యుడు ఎన్టీరా మారావు అన్నారు. మహిళలకు ఆస్థిలో సగభాగం, కిలో రెండు రూపాయ లకే బియ్యం, మాండలిక వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన లాంటి పథకాలను చేసిన సంక్షేమ పునాధుల ను అనంతరం 1995లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాడు సంక్షే మానికి అభివృద్ధి జోడించి ముందుకెళ్లా రని, గత ఏడాది నాల్గొసారి ముఖ్య మంత్రిగా ప్ర మాణస్వీ కారం చేసి అభివృద్ధిని వేగ వంతం చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో పేదరికం లేని సమాజ నిర్మా ణమే చంద్రబాబు నాయుడు లక్ష్యమ ని, పెట్టుబడి దారులు నమ్మకం తో పెద్ద ఎత్తున రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నట్లు, ప్రతి కుటుంబంలో సామాజిక, ఆర్థిక న్యాయం చేకూరేలా పిపోర్ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఇండియాలోనే అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్‌ను చిహ్నంగా మార్చడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు టంకశాల హనుమంతు, పొరాళ్ల పురుషోత్తం, పసుపులేటి రాజు, వన్నారెడ్డి, లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 18న లెజెండ్రి బెల్డ్ డొనేషనల్ క్యాంప్. ప్రభుత్వ విప్ కాలవ

బిసి సంక్షేమ శాఖ అధికారి అవినీతి అక్రమాలపై విచారించి చర్యలు తీసుకోండి

- మంత్రిని కోరిన విద్యార్థి సంఘం నాయకులు

కదిరి, జనవరి 13 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నిర్మలా జ్యోతి అసందర్భపు వార్డెన్ల బదిలీల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిందని, అక్రమాలకు పాల్పడిన అధికారిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితవ మ్మకు, పిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు కోరారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి సత్యసాయి జిల్లాలోని బిసి సంక్షేమశాఖలో జరిగిన అవినీతి అక్రమాలపై ఆధారాలతో లిఖిత పూర్వ ఫిర్యాదులు పత్రికల్లో వచ్చిన కథనాలను విద్యార్థి సంఘం నాయకులు అంద జేశారు. ఈ సందర్భంగా నిర్మల జ్యోతి వార్డెన్లను బెదిరించి లక్షల రూపా యలు అవినీతికి పాల్పడు తోందని, తన కుల సంఘం నాయకుల కోట్రీని ఏర్పాటు చేసుకుని ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఒక్కొ హాస్టల్ వార్డెన్, బదిలీలు, డిప్యూటేషన్, ఇన్‌చార్జ్‌లు ఒక్కొక్క బదిలీకి ఒక్కొ ధర నిర్ణయించి తన పబ్బం గడుపుకుంటోందన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే తన కోట్రీతో దాడులు చేయించడం, భయభ్రాంతులకు గురి చేయడమే కాక ఎపిసిడబ్ల్యూలను కూడా నెల వారిగా నాకు ఇంత ముట్టచెబితేనే లేదంటే మీ అంతు చూస్తామని, బెదిరించడం, తన మాట వినని అధికారుల, కింది స్థాయి సిబ్బందిని వేదింపులకు గురి చేసోతందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తన సామాజిక వర్గామైన హిందూపురం ఎబిసి డబ్ల్యూగా పని చేస్తున్న సుబ్బ రాయుడు, ఎన్ని తప్పులు చేసినా కనీసం మెమోను కూడా జారీ చేయ దని, ఇతరులెవరైనా చిన్న తప్పు దొరికినా చిత్ర హింసలకు గురి చేస్తోం దన్నారు. రమేష్ అనే పొరుగు సేవల వర్కర్ ద్వారా వార్డెన్లు ఫోన్లు చేయించి ప్రోటోకాల్ పేరుతో తన ఫోన్ పేకు డబ్బులు వేయించుకుంటున్నట్లు మంత్రికి తెలిపారు. నిర్మల జ్యోతి అక్రమాలపై, కొంత మంది వార్డెన్లు లిఖిత పూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదులను మంత్రికి అందజేయడంతో మంత్రి స్పంది ంచి క్షేత్రస్థాయిలో విచారించి సంక్షేమ అధికారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌యు, ఏఐఎస్‌బి నాయకులు పాల్గొన్నారు.

: మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు



ఆమె చెప్పిన వ్యక్తికి ఫోన్ ద్వారా వేసిన మొత్తం

మంత్రికి అందజేసిన వార్త పత్రిక కథనం

సంక్రాంతి ఉత్సవాలలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్)

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం పట్టణంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘముకు సంబంధించిన ఉమ్మడి జిల్లాల కార్యకర్తలు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం ఉమ్మడి జిల్లాల ఆధ్వర్యంలో 2025డైరీని, కాలమానిని మంత్రి, అనంతపురంజిల్లా బిజెపి అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులుచేత ఆవిష్కరింపచేశారు. సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసే ఇటువంటి సంక్రాంతి సంబరాలలో పాల్గొ నడం, మంత్రి ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి అందరూ పాల్గొనేటట్లు ఏర్పాటు చేసినందుకు ఎంతో ఆనందదాయకమని పలు ఉపాధ్యాయులు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సలహాదారు శ్రీ వేంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరిస్వా మి, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధ న్, రమేష్, జిల్లా సలహా దారులు అన్నం అరవింద్, కార్యదర్శిలు వరదరాజులు, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిక్కిరప్ప, పోతుల య్య, రాజేంద్ర ప్రసాద్, శ్రీకాంత్, ఈశ్వరయ్య, మనోహర్, శ్రీనివాసులు, శంకర్ వివిధ మండలాలకు సంబంధించిన అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శిలు ఆపన్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

సామాన్యులపై పోలీసుల జులుమా

- బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోండి - నగర మేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 13 ప్రభాతవార్త

సామాన్యులపై పోలీసులు జులుం ప్రదర్శించి అకారణంగా దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని నగర డిఎస్‌పి శ్రీనివాస్‌కు నగర మేయర్ మహమ్మద్‌వసీం ఫిర్యాదు చేశారు. నగరంలోని ఆర్టీఒ కార్యాలయం సమీపంలో వున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇంతియాజ్‌అహ్మద్‌పై టూటౌన్ కానిస్టేబుల్ హోం గార్డ్‌తో కలిసి విచక్షణ రహితంగా దాడి చేయడమే కాకుండా బాధితునిపైనే కేసు నమోదు చేయడంతో సోమవారం నగర డిఎస్‌పి శ్రీనివాస్‌ను మేయర్ మహహ్మద్‌వసీం మైనార్టీ నాయకులతో కలిసి వెళ్లి ఘటనకు దారి తీసిన పరిస్థితులను వివరించడంతో పాటు దాడి ఘటన వీడియోలను అందించి బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ తన నివాసంలో జరిగిన చోరీ ఏ పోలీసుస్టేషన్ పరిధిలోకి వస్తుందని అడిగిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇంతియాజ్ అహ్మద్‌ను విచక్షణా రహితంగా బాదడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇటీవల కాలంలో నగరంలో సామాన్యులపై పోలీసుల దాడులు అధికమ య్యాయని ఆరోపించారు. ఒక లాయర్ పోలీసుస్టేషన్ లోనే అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం, టవర్‌క్లాక్ వద్ద ట్రాఫిక్ పోలీసులు యువకుడిపై బూటు కాళ్లతో తన్న డం వంటి ఘటనలు మరువకమునే ఉద్యోగిపై దాడి ఘటన జరిగిందని ఎస్‌పి ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. మేయర్ వెంట వైసిపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు సైఫుల్లాబేగ్, మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, కార్పోరేటర్లు రహంతుల్లా, కమల్ భూషణ్, జిల్లా సెక్రటరీ ఆర్గనైజర్ ఖాజా, నాయకులు దాదు, కాకర్ల శీనా, తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదు చేస్తున్న నగర మేయర్ మహమ్మద్‌వసీం

విగ్రహ ఏర్పాటుకు సహకారం అందిస్తా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

హిందూపురం టౌన్ జనవరి 13 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని సుగురు ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న అతిపెద్ద ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు సహకారం అందిస్తానని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు సోమవారం హిందూపురం వచ్చిన ఆయన ఆలయ ఆవరణలో జరుగుతున్న విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించారు ఈ నెల 26న ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విగ్రహ శిల్పి అశోక్ గుడియార్ ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు గ్ర ఏర్పాటుకు దృఢ సంకల్పంతో పనిచేస్తున్న ట్రస్ట్ బోర్డు చైర్మన్ వైసీ చంద్రశేఖర్ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు వైస్ చైర్మన్ ఆయిల్ గోపాల్ కమిటీ సభ్యులు కిషోర్ శివ హనుమంతు భక్తులు తదితరులు పాల్గొన్నారు

విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఎంపి

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

- స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి : సిపిఎం నేతల డిమాండ్

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్తబ్యూరో

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఎం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సిపిఎం అనంతపురం నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలో సుమారు 43 చోట్ల ఏర్పాటు చేసిన భోగిమంటల్లో విద్యుత్ బిల్లులను దహనం చేసి నిరసన తెలిపారు. స్తానిక టవర్‌క్లాక్ దగ్గర పెద్ద ఎత్తున భోగి మంటలు వేసి అందులో విద్యుత్ బిల్లులను వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వా లు ఎన్ని మారుతున్నా వాటి విధానాలలో ఎటువంటి మార్పు లేదని విమర్శి ంచారు. కార్పోరేట్లకు రాయితీలు కల్పించి ప్రజలపై విద్యుత్ భారాలు మోప డం అమానుషమని మండి పడ్డారు. మేము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచమని, విద్యుత్ చార్జీలను తగ్గిస్తామ ని, ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేస్తామని, ఇంధన సర్దుబాటు చార్జీలను ఉపసంహరిస్తామని ఎన్నికల సమయంలో ప్రచారం చేసిన తెలుగుదేశం కూట మి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 15వేలు కోట్ల రూపాయ లపైగా ప్రజలపై భారం వేస్తోందని,యువగలం పాదయాత్ర సందర్భంగా స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని చెప్పిన నారాలోకేష్, నేడు వారి ప్రభుత్వంలోనే స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ విధానాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వం ప్రజల ఆక్రోసానికి గురవుతుందని అన్నారు. కావున ఇకనైనా పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని, ట్రూ ఆఫ్ చార్జీల ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, నాగేంద్ర కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్‌వి. నా యుడు, వెంకటనారాయణ ము త్తూజ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, వలి, మసూద్, ప్రకాష్, ఇర్ఫాన్, నగర కమిటీ సభ్యులు ఓబుళేసు, బుల్లెరాజు, జీవ, ఎన్టీఆర్ శ్రీనివాసులు, వెంకటేష్, బాలకృష్ణ, బాబా, రామాంజినమ్మ, లక్ష్మినరసమ్మ, ఏటిఎం నాగరాజు, లతీఫ్, గఫూర్, వెంకట్, లక్ష్మినారాయణ, ఎర్రిస్వామి, ఆది తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నేతలు

మండల ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

- తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహులు

నంబులపూలకుంట, జనవరి 13 ప్రభాతవార్త

తొలిపండుగ తెలుగు వారి సంక్రాంతి పండుగ సంప్రదాయంలో ప్రతీక కాబట్టి కుటుంబ సభ్యులతో ఆనంద ఉత్సాహాలతో సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకునే పండుగ ఈ సంక్రాంతి పండుగ అంటూ తెలుగుదేశం నాయకుడు నరసిం హులు మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి పండుగ పెద్ద పండుగ చెప్పుకోవచ్చు. ఎందుకంటే ప్రతి ఒక్కరు కుటుంబంలో బంధువులతో అల్లుళ్లతో కలకలలాడుతూ అందరూ కొత్త బట్టలు ధరించి ఉదయమే ఇంటి ముంగిట రంగురంగు ముగ్గులతో హరినామ క ఈర్తనలతో ప్రజల భక్తి మార్గంతో తెలుగు సంప్రదాయం మొత్తమంతా ఈ పండుగలోనే కనబడుతుంది. కావున మండల ప్రజలందరూ సుఖ సంతో షంగా కుటుంబ సమేతంగా హరినామ కీర్తనలతో ఆనందంగా ఈ పండుగ జరుపుకోవాలని అలాగే శ్రీవైకుంఠ నారాయణస్వామి దీవెనలు అందరికీ అందాలని కోరుకుంటూ మండల ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

నరసింహులు

.ప్రజలందరూ సంక్రాంతి పండుగ జరుపు కోవాలి.. ప్రతి ఇంట ఆనందం వెల్లువిరియాలి

- వైకాపా జిల్లా నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జనవరి 13 ప్రభాతవార్త

ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ప్రతి ఇంటి ఆనందం వెల్లివిరియాలని, సుఖ సంతోషాల సంక్రాంతి కమ్మని పం టల కనుమ కలబోసి అందరి ఇంట ఆనందం వెల్లివిరాయాలని జిల్లా వైఎస్ ఆర్‌సిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి ఆకాంక్షించారు. సోమ వారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నియోజకవర్గ ప్రజలకు, నియోజ కవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మన సం స్కృతి సంప్రదాయాలకు సొంత గ్రామాల మీద మమకారానికి రైతు లకిచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి అని తెలిపారు. పండుగ సంబరాలతో తెలుగు లోగిల్లు శుభాలకు, సుఖ సంతోషాలకు నెలవు కావాలని రైతుల ఇంట ఆనందాలు వెల్లు విరియాలని ఆయన ఆకాంక్షించారు. రైతు బాగుం టేనే రాష్ట్రం బాగుంటుందన్న మాటకు కట్టుబడి దేశ చరిత్రలో ఏ రాష్ట్రం లోనూ చేయని విధంగా వైఎస్ఆర్‌సిపి హయాంలో వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి అన్నదాతల సంక్షేమానికి చర్యలు తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు.

ఆలూరు సాంబశివారెడ్డి

పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

- సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు

శింగనమల, జనవరి 13 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను ట్రూ ఆఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని సోమవారం మండల వ్యాప్తంగా సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ నాయకులు విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. మండల పరిధిలోని శింగన మల, తరిమెల, కల్లుమడి, నిదనవాడ, రాచేపల్లి, ఆనందరావు పేట, ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి, చిన్నమట ్లగొంది, సలకచెరువు, ఇరువెందుల గ్రామాల్లో పెంచిన విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్, మండల కమిటీ మెంబర్ కొండారెడ్డి, సుంకన్న, రామాంజినేయులు, సూర్యప్రకాష్, శ్రీనివాసులు, ఎరిస్వామి, ఓబిరెడ్డి, లక్ష్మినారాయణ, నాగేంద, ఆంజినేయులు, కుళ్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు భోగి మంటల్లో కాలుస్తున్న సిఐటియు నాయకులు

సంక్రాంతి పండుగలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

నంబులపూలకుంట, జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో ఎన్‌పికుంట మండల కన్వీనర్ మై నార్టీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ బాబ్‌జాన్ బిజెపి ఎన్‌పికుంట మండల మాజీ కన్వీనర్ కసిటి రామ్మోహన్, నాయకులు, రమణ, షైక్ చంద్‌బాషా, మెప్మా బజార్ ఎస్‌హెచ్‌జి ఎంటర్‌టర్ ప్రీన్యూయర్స్ ఎక్స్‌క్ల్యూ జివ్ ప్రోడక్స్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా, వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి పండుగ సంబరాలలో మంత్రి సత్యక ుమార్ యాదవ్ పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం

పెద్ద పండుగగా జరుపుకనే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటి రోజును మనం భోగి పండుగగా జరుపుకుంటాం

సంక్రాంతి పండుగ గురించి వివరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

దక్షిణాయనంలో సూర్యుడు రోజురోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్దికొద్దిగా దూరమ వుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూ రం అవడం వలన భూమిపై బాగా చలి పెరుగుతోంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేం దుకు ప్రజలు సెగ కోసం భగభగ మండే చలి మంటలు వేసుకునే వారు. ఉత్తరాయణం ముందు రోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు, దక్షిణాయనంలో ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్ని దేవుడికి ఆహుతి చేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖ సంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు బోగి మంటలు అంటారని మన అందరికీ తెలిసిందే. మరైతే ఈ పండుగ రోజున భోగి మంటలు ఎందుకు వేస్తారో వాటి పురాణం, శాస్త్రీయ కారణాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మానవత్వం చాటిన ఆదరణ సేవ సమాజ్

అనంతపురం కల్చరల్, జనవరి 13 ప్రభాతవార్త

అభాగ్యులకు అనాధలకు మేము అండగా ఉంటాం అంటూ నిన్ను సేవా కార్యక్రమా లు చేస్తున్న ఆదరణ సేవా సమాజ ట్రస్ట్ మరొకసారి సంస్థ ఔదార్యాన్ని చాటుకుంది. నగరంలో ఆర్కే నగర్ నందు నివాసం ఉంటున్నటువంటి బిలాల్ వృత్తిరీత్యా డ్రైవర్ అతని కుమారుడు అలీ అబ్బాస్ 18 నెలలు అనుకోని ప్రమాదంలో వేడి నీరు అతని శరీరం కింది భాగంలో పడడం వల్ల శరీరం కింది భాగం ఎక్కువ శాతం కాలిపోవడం జరిగినది. మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తూ ఉన్నారు. వైద్య సహాయం కోసం మన ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ వారిని సంప్రదించగా సంస్థ కూడా దాతలను అభ్యర్థించడం జరిగినది. ఈ నేపథ్యంలో దాతలు మనస్ఫూర్తిగా తమ మానవత్వాన్ని చాటుతూ స్పందించి సహాయం అందించిన..15000/రూపాయల మొత్తం ధనాన్ని వారి కుటుంబ సభ్యులకు ఆదరణ సేవా హోమ్ నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా, ముంతాజ్ అందించారు. ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించి మమ్మల్ని ప్రోత్సహిస్తున్నటువంటి గౌరవ సభ్యులకు, దాతలకు, మిత్రులకు, విద్యార్థులకు, శ్రేయోభిలాషులకు , సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

అంతర్జాతీయ చెస్ పోటీల్లో ఉద్యోగి ప్రతిభ

జిటిఎల్ I. బహుమతి అందుకుంటున్న పృథ్వీరాజ్‌గౌడ్

గుంతకల్లు, జనవరి 13 ప్రభాతవార్త

భారతీయ నవీన క్రీడా ఉత్సవ్ (బిఎన్‌కెయు) వారి ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 12 వరకు విజయవాడలో జరిగిన అంతర్జాతీయ ఎఫ్ఐడిఇ చెస్ టోర్నమెంట్‌లో హంద్రీనీవా ప్రాజెక్ట్‌లో ఏఇఇగా విధులు నిర్వహిస్తున్న పృథ్వీరాజ్‌గౌడ్ ప్రతిభ కనబరిచారు. ఓపెన్ కేటగిరిలో 7/9 పాయింట్లు సాధించి 13వ స్థానం కైవసం చేసుకున్నారు. అక్కడ ఐఆర్ఎస్ వారి చేతుల మీదుగా బహుమతి అందుకున్నట్లు ఆయన తెలిపారు.

సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైయిన సేవలు అందించాలి

అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్‌తరణికంటి ఐఏఎస్,జ